రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన



ర్యాలీలో పాల్గొన్న ఎంఈఓ శంకర్ రాథోడ్ తదితరులు

రాజేంద్రనగర్: జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా రాజేంద్రనగర్ మండలంలోని శివరాంపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎంఈఓ శంకర్ రాథోడ్, రాజేంద్రనగర్ తహసీల్దార్ శ్రీరాములుతో పాటు ట్రాఫిక్ ఆర్టీవో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధలను వివరించడంతో పాటు వారికి అవగాహన కల్పించారు. శివరాంపల్లి పురవీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

ఎయిర్‌పోర్టులో లైటర్లతో పట్టుబడ్డ యువతి

శంషాబాద్: లైటర్లు తీసుకెళుతున్న ఓ యువతిని సీఐఎస్ఎఫ్ పోలీసులు అదుపులోకి తీసకుని ఆర్‌జీఐఏ పోలీసులకు అప్పగించారు. వివరాలు... బీహార్ రాష్ట్రానికి చెందిన ఓ యువతి (21) శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఇండిగో విమానంలో ముంబై వెళ్లేందుకు వచ్చింది. సీఐఎస్ఎఫ్ అధికారులు చేపట్టిన తనిఖీల్లో మహిళ లోదుస్తుల్లో లైటర్లను తీసుకెళ్లడం గుర్తించి వాటిని స్వాధీనం చేసుకున్నారు. విమానయాన నిబంధనల మేరకు దేశీయ విమానయానంలో లైటర్లు తీసుకెళ్లడంపై నిషేధం ఉంది. దీంతో విమానాశ్రయ అధికారులు సంబంధిత మహిళను పోలీసులకు అప్పగించడంతో వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జీవ వైవిధ్య లక్ష్యాల కోసం పని చేయాలి



ముగింపు కార్యక్రమంలో మాట్లాడుతున్న సీసీఎఫ్ జి.రామలింగం

గచ్చిబౌలి: జీవ వైవిధ్య లక్ష్యాలను చేరుకునేందుకు యువ ఫారెస్ట్ ఆఫీసర్లు పని చేయాలని తెలంగాణ చీఫ్ కన్జర్వేటివ్ ఫారెస్ట్ (సీసీఎఫ్) రామలింగం పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని ఈపీటీఆర్ఐలో అటవీ జీవ వైవిధ్య సంస్థ (ఐఎఫ్‌బీ) ఆధ్వర్యంలో ఐఎఫ్ఎస్ ఆఫీసర్లకు 'ప్రపంచ జీవ వైవిధ్య చట్టం, లక్ష్య సాధన ప్రక్రియ అనే అంశంపై మూడు రోజుల వర్క్ షాప్ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య తిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు, స్థానిక అధికారులు, ప్రజల సహకారంతో జీవవైవిధ్య నష్టాలను ఆపాలని సూచించారు. భారతదేశ జీవ వైవిధ్య వ్యూహం, కార్యాచరణపై చర్చించారు. శిక్షణ కార్యక్రమంలో సందేహాలను నివృత్తి చేసుకున్నారు. వర్క్ షాపులో చర్చించిన ప్రధానాంశాలతో కూడిన నివేదికను వాతావరణ మంత్రిత్వ శాఖకు అందజేయనున్నారు.

రెజ్లింగ్ పోటీలు ప్రారంభం



పోటీలను ప్రారంభిస్తున్న కృష్ణారెడ్డి

గోల్కొండ: రెజ్లింగ్‌కు రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందని ఎనుముల కృష్ణారెడ్డి అన్నారు. బుధవారం గుడిమల్కాపూర్ రాజలింగయ్య కబడ్డీ స్టేడియంలో మొదటి మాదేల రాజాస్వామి రెజ్లింగ్ పోటీలను ఆయన ప్రారంభించారు. అశోక్ పహిల్వాన్ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ..హైదరాబాద్ నుంచి యువ రెజ్లర్లు జాతీయ, అంతర్జాతీయంగా రాణిస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం రెజ్లింగ్‌కు ఉన్న ఆదరణను చూసి మరిన్ని రెజ్లింగ్ ఇండోర్ స్టేడియంలను ప్రారంభించాల్సిన అవసరం ఉందన్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పోటీల్లో వివిధ కేటగిరీల విజేతలకు బహుమతులు అందిస్తామని అశోక్ పహిల్వాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మెట్టు సాయికుమార్, బీజేవైఎం నాయకులు దేవర వంశీ తదితరులు పాల్గొన్నారు.

జంగయ్య సేవలు చిరస్మరణీయం

యాకుత్‌పురా: హరిబౌలీ అక్కన్న మాదన్న ఆలయ కమిటీ మాజీ కోశాధికారి ఎడ్ల జంగయ్య ఆలయానికి చేసిన సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ కొనియాడారు. జంగయ్య వర్ధంతి సందర్భంగా బుధవారం ఆలయం వద్దనున్న ఆయన విగ్రహాన్నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జాతీయ ఎస్సీ కమిషన్ మాజీ సభ్యుడు కే.రాములు, ఆలయ కమిటీ అధ్యక్షుడు జగన్మోహన్ కపూర్, కార్యదర్శి దత్తాత్రేయ, కోశాధికారి ఎడ్ల సతీష్ కుమార్, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

హామీలన్నీ నెరవేరుస్తున్న ప్రభుత్వం

ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్

బండ్లగూడ: ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలనూ నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీరంచెరువు, బండ్లగూడ గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలల్లో నిర్వహించిన వార్డు సభలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

◆ ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నా ఏ ఒక్క నిరుపేద కుటుంబానికీ లబ్ధి చేకూర్చలేక పోయిందన్నారు. రేషన్ కార్డులు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, ఇంటి స్థలాలు, కొత్త పెన్షన్‌లు, దళితులకు మూడు ఎకరాల భూమి, నిరుద్యోగ భృతి, ఇంటికో ఉద్యోగం, కేజీ టూ పీజీ ఉచిత విద్య, రూ. లక్ష రుణ మాఫీ ఇవేమీ చేయలేదని ధ్వజమెత్తారు.

◆ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, అర్హులైన ప్రతి ఒక్కరికీ రూ. 500కే వంట గ్యాస్, డీఎస్సీ, గ్రూప్-1, 2 ఏడాదిలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఇన్ని



సభకు హాజరైన ప్రజలు



బండ్లగూడ జాగీర్ సభలో మాట్లాడుతున్న రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్

మంచి పథకాలు ప్రజల కోసం చేసిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిక్షణం ప్రజల అభ్యున్నతి, సంక్షేమం కోసం పాలన సాగిస్తున్నారన్నారు.

◆ గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీలు కడుతూ అప్పులు తీర్చేందుకు కష్టపడుతున్నదన్నారు. కార్యక్రమంలో మేయర్ లతాప్రేమ్‌గౌడ్, కమిషనర్ శరత్‌చంద్ర, డీఈవో, ఏ-బ్లాక్ అధ్యక్షుడు దప్పు నవీన్, కార్పొరేటర్ శేఖర్, ఖాజా, ప్రేమ్, అంకం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల పేరుతో కాలయాపన

బండ్లగూడ: దరఖాస్తుల పేరుతో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కాలం వెళ్లదీస్తోందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రావులకోళ్ల నాగరాజు అన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిర్వహించిన ప్రజా పాలన వార్డు సభలో ఆయన పాల్గొన్నారు. దరఖాస్తుల పేరుతో జరుగుతున్న జాప్యంపై అధికారులు, అధికార పార్టీ నాయకులను నిలదీశారు. బూటకపు వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేయలేక, తప్పించుకునేందుకు కుట్రలు పన్నుతోందన్నారు. ప్రభుత్వ వైఖరిని ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని అవకాశం వచ్చినప్పుడు తగిన గుణపాఠం చెబుతారని ఆయన స్పష్టం చేశారు. ప్రజాపాలనలో దరఖాస్తులు తీసుకున్నాక ఇప్పుడు గ్రామ సభల్లో మళ్లీ ఎందుకు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. గతంలో తీసుకున్న దరఖాస్తులు ఏమయ్యాయన్నారు. ఈ సందర్భంగా అధికార, ప్రతిపక్ష నాయకుల వాగ్వాదం... ప్రజల నిలదీతతో కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఈ సందర్భంగా ఆయన మైకును కొందరు లాక్కున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్న తనను అడ్డుకోవాలనే కాంగ్రెస్ నాయకులు మైకు లాక్కొని ఎదురుదాడి చేశారని ధ్వజమెత్తారు. ప్రజల తరఫున ఆరు గ్యారంటీలు అమలయ్యే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూనే ఉంటామని తెలిపారు.

చురుగ్గా రైల్వే అండర్‌పాస్ నిర్మాణం

- పిల్లోనిగూడ-పాల్మాకుల మార్గంలో అండర్‌పాస్
- పూర్తయితే తీరనున్న ట్రాఫిక్ కష్టాలు

శంషాబాద్ రూరల్: మండలంలోని పాల్మాకుల-పిల్లోనిగూడ రోడ్డులో ఉన్న రైల్వే గేటు వద్ద అండర్‌పాస్ నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. సుమారు రూ. 6 కోట్ల వ్యయంతో శంషాబాద్‌లోని ఉందానగర్-తిమ్మాపూర్ రైల్వే స్టేషన్ల మధ్య అండర్‌పాస్‌ను నిర్మిస్తున్నారు. పనులు పూర్తయితే స్థానికులు, వాహనాల రాకపోకలకు నెలకొన్న ఇబ్బందులు తొలగిపోనున్నాయి.

◆ బెంగళూరు జాతీయ రహదారి నుంచి షాబాద్ మార్గాన్ని అనుసంధానం చేసే పాల్మాకుల-పిల్లోనిగూడ దారిలో ఉన్న రైల్వే గేటుతో జనాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక్కడ అండర్‌పాస్ పనులు చేపట్టడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

రైల్వే గేటు కోసం పోరాటం...

ఈ మార్గంలో రైల్వే క్రాసింగ్ ఉండటంతో గతంలో తరచూ ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. సుమారు 15 ఏళ్ల క్రితం ఇక్కడ ఓ కారు రైల్వే లైన్ దాటుతుండగా అదే సమయంలో వచ్చిన రైలు ఢీకొంది. దీంతో స్థానికులు ఇక్కడ రైల్వే గేటు ఏర్పాటు చేయాలంటూ ధర్నా చేశారు. దీంతో పాటు పోరాటానికి దిగారు. ఎట్టకేలకు ఇక్కడ రైల్వే గేటు ఏర్పాటు చేశారు.

గూడ్స్ వాహనాలకు నిలిపివేత...

సమీపంలో ఉన్న ఉందానగర్, తిమ్మాపూర్ రైల్వే స్టేషన్లలో రైళ్ల రద్దీ కారణంగా గూడ్స్ రైళ్లను నిలపడానికి ఇబ్బందులు ఎదురవుతుండేవి. దీంతో పిల్లోనిగూడ-పాల్మాకుల మార్గంలో ఉన్న రైల్వే గేటు సమీపంలోనే ఇటీవల గూడ్స్ వాహనాలను నిలిపివేసేందుకు స్టేషన్‌ను ఏర్పాటు చేశారు. భవిష్యతులో



పాల్మాకుల-పిల్లోనిగూడ మార్గంలో చేపట్టిన రైల్వే అండర్‌పాస్

ఇక్కడ ప్యాసింజర్ రైళ్లను నిలిపేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం.

జూకల్‌గా నామకరణం...

జూకల్ గ్రామ శివారులో ఉన్న ఈ రైల్వే స్టేషన్‌కు ఈ పేరునే ఖరారు చేశారు. ప్రస్తుతం ఇక్కడ అండర్‌పాస్ పనులు జరుగుతున్నాయి. పాల్మాకుల వైపు నుంచి ట్రాక్ కింద వరకు మట్టిని తొలగించే పనులు చేపట్టారు. అండర్‌పాస్ పనులతో పాటు వరదనీరు వెళ్లే మార్గంతో పాటు గూడ్స్ స్టేషన్ వరకు రోడ్డు ఏర్పాటు చేయనున్నారు.

త్వరగా పూర్తి చేస్తే మేలు...



అండర్‌పాస్ పనులను వీలైనంత త్వరగా పూర్తి చేస్తే స్థానికులకు ఇబ్బందులు లేకుండా పోతాయి. రైళ్ల రాకపోకల సమయంలో వాహనాలు నిలిచి ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఈ రైల్వే స్టేషన్‌లో ప్యాసింజర్ రైళ్లను నిలిపేందుకు చర్యలు తీసుకోవాలి.

– పి.శ్రీనివాస్‌రెడ్డి, పాల్మాకుల

నకిలీ పత్రాలతో స్థలం కబ్జాకు యత్నం

ఇద్దరు నిందితుల అరెస్టు

మైలార్‌దేవ్‌పల్లి: నకిలీ దస్తావేసులు సృష్టించి రూ. కోట్ల విలువ చేసే స్థలాన్ని కాజేయాలని యత్నించిన ఇద్దరు నిందితులను మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల సమాచారం మేరకు... బేగంబజార్‌కు చెందిన జి.ఓంప్రకాష్‌కు రాజేంద్రనగర్ మండలంలోని బుద్వేల్ గ్రామ పరిధిలోని సర్వే నెంబర్ 265లో 235 గజాల ఓపెన్ ప్లాట్ ఉంది. గగన్‌పహాడ్ ప్రాంతానికి చెందిన ఏకేఆర్ పెట్రోల్ పంప్, ఏకేఆర్ బార్ యజమానులు అశోక్‌కుమార్, కిషోర్‌కుమార్‌లు 102 గజాల స్థలంలో ఫోర్జరీ చేసి సంతకాలు చేసి ఫేక్ దస్తావేజులు సృష్టించారు. అనంతరం రాజేంద్రనగర్‌లోని 2వ జూనియర్ సివిల్ కోర్టులో తప్పుడు కేసు వేశారన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు ఫోర్జరీ చేసి స్థలాన్ని కాజేయాలని చూస్తున్నారని గుర్తించి బుధవారం కోర్టులో హాజరు పరిచామన్నారు. న్యాయమూర్తి నిందితులకు 14 రోజుల రిమాండ్ వేశారని తెలిపారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

శేరిలింగంపల్లి: ప్రతి పోలింగ్ స్టేషన్‌కు రాజకీయ పార్టీలు బీఎల్ఏలను ఏర్పాటు చేయాలని శేరిలింగంపల్లి ఈఆర్ఓ, డిప్యూటీ కమిషనర్ ముకుందొరెడ్డి తెలిపారు. బుధవారం శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో రాజకీయ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముకుంద్ రెడ్డి మాట్లాడుతూ కాలనీలు, బస్తీల్లో మరణించిన ఓటర్ల వివరాలను రాజకీయ పార్టీల నాయకులు అందిస్తే వాటిని విచారణ చేసి తొలగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ ప్రేమ్‌కుమార్, పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై మరింత అవగాహన కల్పించాలి

గచ్చిబౌలి: ప్రతి ఒక్కరికీ రోడ్డు భద్రతపై మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ పేర్కొన్నారు. కొండాపూర్ డివిజన్ కొత్తగూడలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆర్టీఏ విభాగం అధికారుల ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం-2025లో భాగంగా అవగాహనా ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు. విద్యార్థి దశలోనే బోధిస్తే భవిష్యత్తులో తప్పనిసరిగా నియమాలు పాటిస్తారన్నారు. ద్విచక్రవాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.మద్యంతాగి వాహనాలు నడిపి మీ కుటుంబానికి నష్టం కలిగించవద్దన్నారు. డ్రైవింగ్ చేసే సమయంలో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని



కొత్తగూడలో జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లు నడిపేవారు విధిగా సీట్‌బెల్ట్ ధరించాలని వాహనాలకు సంబంధించిన పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కార్యక్రమంలో కొండాపూర్ ఆర్‌టీఏ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ నవీన్, ఎంఈఓ వెంకటయ్య, మాజీ కార్పొరేటర్ నీలం రవీందర్ ముదిరాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, నాయకులు, పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

రాజేంద్రనగర్: విద్యుత్ సంబంధ మరమ్మతు పనుల కారణంగా గురువారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 3.15 గంటల వరకు నందిముస్లాయిగూడ, ఎస్‌పీనగర్, మారుతినగర్, అత్తాపూర్, రాంబాగ్, తేజస్వినీనగర్, భరత్‌నగర్ కాలనీ, పీకేఆర్ కాలనీ, హుడా కాలనీ, శివాజీనగర్, సిక్ చావనీ, నౌ నంబర్ రోడ్డు, పాండురంగానగర్, సీబీఐటీ కాలనీ, శివాజీనగర్, సీసీఎండీ, సోమిరెడ్డినగర్, ఏషియన్ థియేటర్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు. అలాగే పటేల్ హోటల్, వీకర్ సెక్షన్ కాలనీ, కిషన్‌బాగ్, నజమ్‌నగర్, హర్ష మహల్, జలాల్ బాబానగర్, షరీఫ్‌నగర్, మహమూద్‌నగర్, ఎంఎం కాలనీ, అసద్‌బాబా నగర్, బహదూర్‌పురా, అల్లాహ్ మసీదు, కొండారెడ్డిగూడ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదని పేర్కొన్నారు.

☛ ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు దేవిబాగ్, బహదూర్‌పురా పీఎస్, బొందలగూడ, బహదూర్‌పురా, బహదూర్‌పురా ఎక్స్ రోడ్డు, జూపార్కు రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలివేస్తామని తెలిపారు.

☛ మధ్యాహ్నం 12 నుంచి 2 గంటల వరకు పురానాపూల్, బహదూర్‌పురా, దేవిబాగ్, దూద్‌బౌలి ప్రాంతాల్లో విద్యుత్ ఉండదన్నారు.

☛ మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకు గోల్లకిడికి, దూద్‌బౌలి, దేవిబాగ్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని అధికారులు వివరించారు.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిత

మణికొండ: విద్యార్థులు, యువత విద్యతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ సాకారం అవుతుందని మణికొండ నవజ్యోతి యూత్ అసోసియేషన్ చైర్మన్ బి.సాయిరెడ్డి అన్నారు. తమకు నచ్చిన క్రీడను ఎంచుకుని అందులో రాణించేలా పట్టుదలతో కృషి చేయాలని సూచించారు. బుధవారం మణికొండ క్రీడా ప్రాంగణంలో మున్సిపల్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన యూత్ అధ్యక్షుడు రవికాంత్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడలతో శారీరక దారుఢ్యం, స్నేహ సంబంధాలు మెరుగుపడతాయన్నారు. మణికొండలో ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ



క్రికెట్ పోటీలను ప్రారంబించిన సాయిరెడ్డి తదితరులు

సంవత్సరం మొత్తం 8 టీములు క్రికెట్ పోటీలలో పాల్గొంటున్నాయన్నారు. రోజూ రెండు మ్యాచ్‌ల ప్రకారం పోటీలను నిర్వహిస్తామన్నారు. యూత్ కార్యదర్శి కె.మధుసూదన్‌రెడ్డి, నాయకులు సిద్దప్ప, యాలాల నరేష్, సి.రాజేందర్‌గౌడ్, ఎం.రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

మణికొండ: అనారోగ్యం బారిన పడి ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) వరప్రదాయినిగా ఆదుకుంటోందని మణికొండ పురపాలక సంఘం కౌన్సిలర్ కె.రామకృష్ణారెడ్డి అన్నారు. ఈ పథకాన్ని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. బుధవారం ఆయన సెక్రటరియేట్ కాలనీకి చెందిన డి.రవికుమార్‌కు సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ. 60 వేలకు సంబంధిం



చెక్కు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి

చిన చెక్కును బీఆర్ఎస్ నాయకుడు మాల్యాద్రి నాయుడుతో కలిసి ఆయన అందజేశారు. స్థానిక నాయకులు గంగాధర్, హరి పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం



రక్తదాతలను సన్మానిస్తున్న నిర్వాహకులు

బండ్లగూడ: ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేస్తే వారికి ప్రాణదానం చేసినట్లేనని పలువురు పేర్కొన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్ డిఫెన్స్ కాలనీలో ఏఎస్ఐ దివంగత బోయలపల్లి చంద్రశేఖర్ జ్ఞాపకార్థం రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. గత నెల 22వ తేదీన మరణించడంతో ఆయనను స్మరించుకుంటూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయన కుమారుడు సుమన్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. పరిసర ప్రాంతాలకు చెందిన 40 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... రక్తదానం పట్ల ప్రజలు ముఖ్యంగా యువత మరింత చైతన్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రక్తాన్ని దానం చేయడం వల్ల ఆపదలో ఉన్నవారిని కాపాడవచ్చన్నారు. నేతలు, నిర్వాహకులు లలిత్, నిఖిల్, విజయవర్దిని, జ్యోతి, మానస, కేజియా, అరుంధతి, కార్పొరేటర్ ప్రశాంత్‌నాయక్, సనత్‌నగర్ సబ్ ఇన్‌స్పెక్టర్ మల్లేష్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

30 నుంచి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు

రాజేంద్రనగర్: బుద్వేల్‌లోని పురాతన నాగదేవత ఈదమ్మ మాందాత శ్రీ భద్రకాళి వీరభద్ర సింహ వాహన శిఖర ప్రతిష్ఠ కార్యక్రమాలను ఈ నెల 30వ తేదీ నుంచి ఫిబ్రవరి 2వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు వెల్లడించారు. దేవాలయాల పునర్నిర్మాణ పనులు పూర్తవడంతో పూజ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బుధవారం దేవాలయం వద్ద విలేకరులతో మాట్లాడుతూ... 30వ తేదీన సాయంత్రం 5 గంటలకు విగ్రహాల ఊరేగింపు కార్యక్రమం ఉంటుందన్నారు. 31న తేదీన ఉదయం వేద స్వస్తి మహా గణపతి పూజ పుణ్యాహవచనం, గోమాత పూజ, యాగశాల ధ్వజారోహణం తదితర పూజలు ఉంటాయన్నారు. 1వ తేదీన ఉదయం హోమాలు, జపాలు, పారాయణాలు, దాన్య దివాసం తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. మధ్యాహ్నం దేవాలయ ప్రాంగణంలో భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. సాయంత్రం 108 మాత్రికా కలశాలతో మహా స్నాపనం ఉంటుందన్నారు. 2వ తేదీన నాగదేవత, ఈదమ్మ తల్లి శ్రీ మాందాత శ్రీ భద్రకాళి వీరభద్ర సింహ వాహన శిఖర దేవత విగ్రహాల యంత్ర ప్రతిష్ఠ, విగ్రహమూర్తుల ప్రతిష్ఠ కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ పూజ కార్యక్రమాలు శ్రీ మాత చండీ ఉపవాసకులు రేవల్లి రాజు శర్మ ఆధ్వర్యంలో కొనసాగుతాయన్నారు. ఈ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలకు భక్తులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. భక్తులకు ఇబ్బంది కలుగకుండా దేవాలయం వద్ద అన్ని ఏర్పాట్లు చేపట్టినట్లు వెల్లడించారు.

గిరిజన విద్యార్థులకు న్యాయం చేయాలి

కేంద్ర మంత్రికి ఏబీవీపీ జాతీయ నాయకుల వినతి

రాయదుర్గం: గిరిజన విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతూ ఏబీవీపీ జాతీయ నాయకులు కేంద్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి జువల్ ఓరమ్‌కు వినతిపత్రాన్ని సమర్పించారు. బుధవారం హెచ్‌సీయూ పరిశోధక విద్యార్థి, ఏబీవీపీ జాతీయ కార్యదర్శి శ్రావణ్.బి.రాజ్ వివరాలు తెలిపారు.ఏబీవీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వీరేంద్రసింగ్ నాయకత్వంలో న్యూఢిల్లీలో మంత్రిని కలిశామని తెలిపారు. ఒకేషనల్, సాంకేతిక కోర్సులు, శిక్షణ, వ్యవసాయ సంబంధిత కోర్సులను అందుబాటులోకి తెచ్చేలా చూడాలని కోరినట్లు తెలిపారు. అంతేకా



కేంద్రమంత్రికి వినతిపత్రం ఇస్తున్న ఏబీవీపీ జాతీయ నాయకులు

కుండా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టుల భర్తీ, శాశ్వత భవనాల నిర్మాణం, క్రీడా సదుపాయాలు మెరుగుపరచాలని తెలిపారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించారని చెప్పారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్‌రెడ్డి

మణికొండ: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించాలనే కృతనిశ్చయంతో రాష్ట్ర ప్రభుత్వం ఉందని, అలాంటి వారు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్‌రెడ్డి అన్నారు. బుధవారం నార్సింగి మున్సిపాలిటీ, కోకాపేట కమ్యూనిటీ హాల్‌లో జరిగిన 5, 14వ వార్డులలో జరిగిన వార్డు సభకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ... స్థానికంగా, ఇతర ప్రాంతాల్లోనూ రేషన్ కార్డులు లేని వారు మాత్రమే దరఖాస్తు చేయాలన్నారు. ఇందిరమ్మ గృహాలకు స్థానికంగా స్థలాలు ఉన్న వారు దరఖాస్తు చేస్తే వారికి రూ. 5 లక్షలు ప్రభుత్వం విడతల వారీగా ఇస్తుందన్నారు. గతంలో ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వారిని సర్వే చేశామని, అందులో లబ్ధిదారుల ఎంపిక పూర్తయ్యిందన్నారు. అపుడు దరఖాస్తు చేసుకోలేని వారు, అందులో రాని వారు మరో మారు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. అలాంటి వారిని మరో సారి సర్వే చేసి అవసరమైన పథకాలను అందిస్తామన్నారు. కార్యక్రమంలో నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ ఎం.నాగపూర్ణ శ్రీనివాస్, కమిషనర్ టి. కృష్ణమోహన్‌రెడ్డి, కౌన్సిలర్‌లు జి.శివారెడ్డి, ఆర్. ఆదిత్యారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

మణికొండలో...

అర్హులైన వారందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మణికొండ మున్సిపల్



కోకాపేటలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఆర్డీఓ వెంకట్‌రెడ్డి

చైర్మన్ కె.నరేందర్ ముదిరాజ్ అన్నారు. బుధవారం మున్సిపాలిటీ కేంద్రంలోని మర్రిచెట్టు పక్కన కొత్త కమ్యూనిటీ హాల్‌లో 13, 14, 15, 19, 20వ వార్డుల సభల్లో ఆయన పాల్గొన్నారు. గతంలో ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న వారిలో కొందరికి రేషన్ కార్డులు రాలేదనే ఫిర్యాదులు వస్తున్నాయని, వారంతా ఇపుడు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. కమిషనర్ డి.ప్రదీప్‌కుమార్, వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్‌లు, అధికారులు పాల్గొన్నారు.

శంషాబాద్‌లో...

శంషాబాద్: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతాయని 19 వార్డు కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ శంషాబాద్ పట్టణ అధ్యక్షుడు పి.సంజయ్‌యాదవ్ అన్నారు. స్థానికంగా జరిగిన వార్డు సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. జాబితాలో పేర్లు లేవని దరఖాస్తులుదారులు ఆందోళన చెందవద్దన్నారు. మరోసారి దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందన్నారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీనీ నెరవేరుస్తోందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సుమన్‌రావు తదితరులు పాల్గొన్నారు.



మణికొండలో వార్డు సభలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కమిషనర్, కౌన్సిలర్‌లు



శంషాబాద్ మాట్లాడుతున్న కౌన్సిలర్ సంజయ్‌యాదవ్